https://kirontypeinstitute985233150.wordpress.com/

# శ్రీ అరుణాచల శివ అరుణాచల శివ




సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్,3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/

# " అక్షర మణమాల "

తిరువణ్ణామలై పట్టణంలో ఆహారాన్ని యాచించడం కోసం రమణ మహర్షి భక్తులు వెళ్ళేవారు. తాము రమణ మహర్షి శిష్యులుగా గుర్తింపు పొందుట కొరకు అవి పాడుతూ యాచన చేద్దామని పద్యాలు వ్రాయమని రమణ మహర్షిని ప్రార్థించారు. వారి అభ్యర్థనపై భగవాన్ రమణులు ఈ "అరుణాచల మణమాల" వ్రాసారు తనను వధువుగా, శివుని వరునిగా ఇందులో రమణులు భావించారు.

"అక్షర" అనేది సంస్కృత పదం. ఇది నాశనం చేయలేని అక్షరం. తమిళ భాషలో "మన" అంటే "వివాహం". "మలై" అంటే "దండ". వధువు రమణ మహర్షి, వరుడు అరుణాచలేశ్వరుడు. అంటే "అక్షర మనామలై" అంటే రమణ మహర్షి చేత వ్రాయబడిన వివాహలేఖల (దండల) అలంకరణ. ఇంకొక రకంగా 'అక్షర మణమాల" అంటే "సువాసన గల దండ" అని అర్థం.

అరుణాచలమనేది సాధారణ జీవికి ఒక కొండ. భగవాన్ రమణుల అనుభవం మాత్రం భిన్నం. కరుణా సముద్రుడైన శివుడే ఘనీభవించిన కొండై నిలిచాడన్న అనుభూతి వారిది. తనకు, అరుణాచలానికి తేడా ఏమి లేదన్న అభేద, అద్వైత స్థితి. అద్వైత స్థితిలో అరుణాచలాన్ని రమణులు సంబోధించిన పరమాద్భుత కవితావైఖరి ఆపాతమధురం.

"మణమాల" అంటే కళ్యాణమాల. అది నాశమెరుగని, పసివాడని జీవాత్మ పరమాత్మ బంధమైతే "అక్షర మణమాల" ఇదొక దివ్య సాధనామార్గం. ద్వైతంతో ప్రారంభమై అద్వైతంగా ముగిసే అందమైన భావగీతం.

లోతుగా అధ్యయనం చేసి, అనుభూతి చెందగలిగితే, అక్షరమణమాల సుషుమ్నా గీతం. అహం నశిస్తే తప్ప సోహం స్థితి లభించదని చెప్పే సాధనా గీతం. రమణుల సాలోక్య, సామీప్య, సాన్నిధ్య, సాయుజ్య స్థితులను ఆవిష్కరించే రమణీయ హృదయగానాన్ని విందాం! అని పెద్దలు ఈ అక్షరమణమాల నేపథ్యాన్ని పలికారు. ఇందులో 108 చరణాలు ఉంటాయి.

- - - = - - -

# శ్రీ అరుణాచల శివ అరుణాచల శివ - భావార్థముతో.

**ఈ మణమాల మధుర భక్తి సంప్రదాయంలో వ్రాయబడింది.**

**...రమణులు తానొక "వధువు"గా... అరుణాచలేశ్వరుడిని "వరుడి"గా భావించారు...**

**భక్తులు ఇది గమనించి ఈ భావాన్ని అర్థం చేసుకోగలరు.**

- - - = - - -

## గణపతి ధ్యాన శ్లోకమ్

సాక్షాదరుణగిరీశ్వర వరార్హమగు నక్షరమనమాల నమరించుటకును
కరుణాకరుండగు గణపతి యొసగి కరమభయకరము, కాపాడుగాక

అరుణాచల శివ అరుణాచల శివ అరుణాచల శివ అరుణాచలా
అరుణాచల శివ అరుణాచల శివ అరుణాచల శివ అరుణాచలా

- - - = - - -

01. అరుణాచల మనుచు స్మరియించువారల
అహము నిర్మూలింపు మరుణాచలా

- - - - - - -

02. అళగు సుందరముల వలె చెరి నేను
నివుందమభిన్నమై అరుణాచలా

- - - - - - -

03. లోదూరి లాగి ని లోగుహను చెరగా
అనుసరించి తేమోకొ అరుణాచలా

- - - - - - -

04. ఎవరికిగా నన్ను యేలితి విడిచిన
అఖిలము నిందించు అరుణాచలా

- - - - - -

05. ఈ నింద తప్పు నిన్నేటికి దలపించి
తిక విడు వారెవరరుణాచలా

\- - - - - -

06. కనిన జనని కన్న ఘనదయదాయక
ఇదియా అనుగ్రహం అరుణాచలా

\- - - - - -

07. నిన్నేమార్చి యరుగనిక యుల్లము పైని
ఉరుదిగి నుండుమా అరుణాచలా

\- - - - - -

08. ఉరూరు తిరుగక ఉల్లము నిను గన అణగని
ద్యుతి జూపు అరుణాచలా

\- - - - - -

09. నను చెరపి యిపుడు నను కలువక విడుట
ఇది మగతన మొక్కో అరుణాచలా

\- - - - - -

10. ఏటి కీ నిదుర నన్ని తరులులు లాగగ
ఇది నీకు న్యాయమా అరుణాచలా

\- - - - - -

11. పంచేంద్రియ ఖలులు మదిలోన
దూరుచో మదిని నీవుండవో అరుణాచలా

\- - - - - -

12. ఒకడవౌ నిను మాయ మొనరించి
వచ్చువారు ఏవరిది నీ జాల మరుణాచలా

\- - - - - -

అరుణాచల శివ అరుణాచల శివ అరుణాచల శివ అరుణాచలా
అరుణాచల శివ అరుణాచల శివ అరుణాచల శివ అరుణాచలా

\- - - - - -

13. ఓంకార వాక్యార్థ ఉత్తమ సమహీన
నిన్నె వరెరుగువరరుణాచల

\- - - - - -

14. అవ్వ బోలె వొనొసగి నాకు నీ కరుణ,
నన్నేలుట నీ భారం అరుణాచలా

\- - - - - -

15. కన్నుకు కన్నయి కనులేక కను
నిను గనువారెవరు గను అరుణాచలా

\- - - - - -

16. ఇనుము అయస్కాంతము వలె గవిసి
నన్ను విడువక కలిసి నాతొ నుండుము అరుణాచలా

\- - - - - -

17. గిరి రూపమైనట్టి కరుణా సముద్రమా
కృప చేసి నన్నేలు అరుణాచలా

\- - - - - -

18. క్రింద మీదటను చెన్నొందు కిరణమణి
నా క్రిందు గతి మాపు అరుణాచలా

\- - - - - -

19. కుత్ర మన్న యంతయు గోసి గుణముగా
పాలించు గురు రూపమై వెలుగు అరుణాచలా

\- - - - - -

20. కూచి వాల్గన్నుల కోతబడక కృప చేసి
నన్ను చేరి కావుం అరుణాచల

\- - - - - -

21. పంచకా వేడియున్ గొంచెమున్ గరుగవే
అభయ మం చేలుమా అరుణాచలా

\- - - - - -

22. అడుగకిచ్చెడు నీదు అకళంక మగు కీర్తి
హాని సేయక బ్రోవు మరుణాచలా

\- - - - - -

23. హస్త్రాంగ కని నీదు దద్రసమున
సుఖోన్మాద మొందగ యేలు మరుణాచల

\- - - - - -

24. వల నుంచి భక్తుల పరిమార్చి నిను
గట్టుకొని యెట్లు జీవింతును అరుణాచలా

\- - - - - -

అరుణాచల శివ అరుణాచల శివ అరుణాచల శివ అరుణాచలా
అరుణాచల శివ అరుణాచల శివ అరుణాచల శివ అరుణాచలా

- - - - - -

25. కోపరహిత గుణ గురిగాగ నన్ను గొను
కొరయేమి చేసితి అరుణాచలా

- - - - - -

26. గౌతమ పూజిత కరుణా ఘన నగమా
కడ గంట యేలుమా అరుణాచలా

- - - - - -

27. సకలము కబళించు కరకాంతియిన
మను జలజ మలర్పుమా అరుణాచలా

- - - - - -

28. తిండిని నిన్జేరితిని తిన నా నేను
శాంతమై పోవుదును అరుణాచలా

- - - - - -

29. మది చల్లపడ భద్రకర ముంచి అమృతను
తెరు మనుగ్రహచంద్ర మరుణాచలా

- - - - - -

30. వన్నెను చెరపి నిర్వాణ మొనర్చి
కృపవన్నె నిడి బ్రోవు మరుణాచలా

- - - - - -

31. సుఖ సముద్రము పొంగ వాంగ్ మనమ్ము
లడంగ ఊరక అమరు మందురుణాచల

\- - - - - -

32. వంచింతువేల నన్ శోధింపకిక నీదు
జ్యోతి రూపము చూపుం అరుణాచల

\- - - - - -

33. పరవిద్య గరపి యీ భూమి మైకము వీడి
రూపగు విద్య జూపు అరుణాచలా

\- - - - - -

34. చేరకున్నను మేను నీరుగ కరగి
కన్నిటే రయి నశింతు అరుణాచలా

\- - - - - -

35. ఛీ యని ద్రోసిన చేయు కర్మ తపన
గాకేది మను మారం అరుణాచలా

\- - - - - -

36. చెప్పక చెప్పి నీవు మౌనత నుండని
యూరక ఉందువే అరుణాచలా

\- - - - - -

అరుణాచల శివ అరుణాచల శివ అరుణాచల శివ అరుణాచలా
అరుణాచల శివ అరుణాచల శివ అరుణాచల శివ అరుణాచలా

\- - - - - -

37. సోమరి యైతిని మిన్నని సుఖ నిద్ర కన్నా
వేరేది గతి అరుణాచలా

\- - - - - -

38. శౌర్యము జూపితి శమియించెనని మాయ
చలియింప కున్నావు అరుణాచలా

\- - - - - -

39. కుక్కకు న్నీచమే నేనే గురుతుగొని వెదకి
నిన్జేరుదు అరుణాచలా

\- - - - - -

40. జ్ఞానము లేక నీ యాశ దైన్యము బాప
జ్ఞానము దెల్పి బ్రోవు మరుణాచలా

\- - - - - -

41. తేటి వలెను నీవు వికసింప లేదని ఎదుట
నిలుతువేల అరుణాచలా

\- - - - - -

42. తత్వ మెరుగజాలను అంతను నిలుతునె
యిదియేమి తత్వమో అరుణాచలా

\- - - - - -

43. తానేను తానను తత్వ మిద్దానిని తానుగ
చూపింతు అరుణాచలా

\- - - - - -

44. త్రిప్పి అహంతను ఏప్పుడు లో దృష్టి గన
దెలియు ననునదే అరుణాచలా

\- - - - - -

45. తీరముండని యెద వెదకియు తన్ను నే
తిరిగి పొందితి బ్రోవు మరుణాచలా

\- - - - - -

46. సత్య జ్ఞానము లేని యీ జన్మ ఫలమేమి
ఒప్పగ రావేల అరుణాచలా

\- - - - - -

47. శుద్ధ వాంగ్మన యుతులం దోచు నీ నిజా
హంత గల్పి నన్ను బ్రోవుము అరుణాచలా

\- - - - - -

48. దైవ మనుచు నిన్ను దరిచేరగా నన్ను
పూర్ణ నాశ మొనర్చితి అరుణాచలా

\- - - - - -

అరుణాచల శివ అరుణాచల శివ అరుణాచల శివ అరుణాచలా
అరుణాచల శివ అరుణాచల శివ అరుణాచల శివ అరుణాచలా

\- - - - - -

49. వెదుకక గననిన సచ్ఛ్రీయనుగ్రహనిధి
మది తెగుల్ తీర్చి బ్రోవు అరుణాచలా

\- - - - - -

50. ధైర్యము పరుగిడు నీ నిజాహమరయ
నే నాశమైతి బ్రోవు అరుణాచలా

\- - - - - -

51. తాకి కృపాకరము నను గలియకున్న
నిజము నశింతు బ్రోవు అరుణాచలా

\- - - - - -

52. దోషరహిత నీవు నాతో నైక్యమయి
నిత్యానంద మయమోనర్పరుణాచలా

\- - - - - -

53. నగకు ఎడముకాదు నిన్వెదకిన నన్ను
గను కృపా నగ వేసి అరుణాచలా

\- - - - - -

54. గాన లేదె వెదుక నీనయి నీ వొంటి
స్థానువై నిలిచితి వరుణాచలా

\- - - - - -

55. నీ జ్వాల గాన్చినన్ నీరు సేసేడు మున్నె
నీ కృప వర్షింపుము అరుణాచలా

\- - - - - -

56. నీవు నీ(నే) నణుగ నిత్యానందమయముగ
నిలుచు స్థితికరుణింపుము అరుణాచలా

\- - - - - -

57. అణురూపు నిన్ను నే మిన్ను రూపుం
చేర భావోర్మ్మలెపుడాగు నరుణాచలా

\- - - - - -

58. సూత్ర జ్ఞానము లేని పామరు నా మాయా
జ్ఞానము కోసి కావు అరుణాచలా

\- - - - - -

59. మక్కి మక్కి కరగి నే నిన్ను శరణంద
నగ్నుడవై నిల్చితి అరుణాచలా

\- - - - - -

60. నేస్తముండని నాకు నీ యాశ చూపినన్
మోసగింపక బ్రోవు మరుణాచలా

\- - - - - -

అరుణాచల శివ అరుణాచల శివ అరుణాచల శివ అరుణాచలా
అరుణాచల శివ అరుణాచల శివ అరుణాచల శివ అరుణాచలా

\- - - - - -

61. నవిసి చెడు ఫలము నందేమి ఫల మేరి
పక్వత లోగొనుము అరుణాచలా

\- - - - - -

62. నొవ్వగింపక నిన్ను నొసగి నన్ గోనలేదె
యంతకుడవు నాకు అరుణాచలా

\- - - - - -

63. చూచి చింతించి మేనుం దాకి పక్వము
చేసి నీ వేలి బ్రోవుం అరుణాచలా

\- - - - - -

64. మాయ విషము పట్టి తలకెక్కి చెడు
మున్నె కరుణ పట్టోసగి బ్రోవుం అరుణాచలా

\- - - - - -

65. గను కృపన్ మా యాంతముగా కృప
గనవేమి గను నీ కెవరు చెప్పుటరుణాచలా

\- - - - - -

66. పిచ్చి వీడ నినుబోల్ పిచ్చి చేసితె
దయన్ పిచ్చిని మాన్పుము అరుణాచలా

\- - - - - -

67. నిర్భీతి నిను చేరు నిర్భీతు నను చేర భీతి
నే(నీ)కేలకో అరుణాచలా

\- - - - - -

68. అల్ప జ్ఞాన మదేది, సుజ్ఞాన మేదయా
ఐక్య మంద కరుణింపు అరుణాచలా

\- - - - - -

69. భూ గంధమగు మది పూర్ణ గంధము గొన
బూర్ణ గంధ మొసంగు మరుణాచలా

\- - - - - -

70. పేరు తలపగనే పట్టి లాగితివి నీ మహిమ
కనుదురెవరరుణాచలా

- - - - - -

71. పోగ భూతము పూని భూతమై పట్టినన్
భుతగ్రస్తుని చేసి తరుణాచలా

- - - - - -

72. మృదులతన్ నే బ్రాపు లేక వాడగనీక
పట్టు కొమ్మయి కావు మరుణాచలా

- - - - - -

అరుణాచల శివ అరుణాచల శివ అరుణాచల శివ అరుణాచలా
అరుణాచల శివ అరుణాచల శివ అరుణాచల శివ అరుణాచలా

- - - - - -

73. పొడిచే మయికపర్చి నా బోధ
హరియించి నీ బోధ గనుపించితి అరుణాచలా

- - - - - -

74. రాకపోకలు లేని సమరంగ దివి జూపు
మా కృపాపోరాటం అరుణాచలా

- - - - - -

75. భౌతిక మౌ మేని పట్టార్చి యెపుడు నీ
మహిమ గన కరుణింపు అరుణాచలా

- - - - - -

76. మలమందు నీవియ్య మలమగుటయో
కృపా మలమందువై వెలుగు అరుణాచలా

\- - - - - -

77. మానము గొని చేరువారి మానము
బాపి నిరభిమానత వెలుగు అరుణాచలా

\- - - - - -

78. మించగా వేడెడు కించిజ్ఞుడను నన్ను
వంచింపకను బ్రోవుం అరుణాచలా

\- - - - - -

79. నావికుడుండగ పెనుగాలి నలయు
నావను గాక కాచి బ్రోవుం అరుణాచలా

\- - - - - -

80. ముడిమూలముల్ గాన మునుకొంటివి
సరిగ ముగియ భారము లేదా అరుణాచలా

\- - - - - -

81. ముక్కిడి మును జూపు ముకురము
గాక నను హెచ్చించి కౌగిలింపు అరుణాచలా

\- - - - - -

82. సత్యాహమున మనో మృదు పుష్ప
శయ్యపై మేన్గలయ గరుణింపు అరుణాచలా

\- - - - - -

83. మీదు మీదుగ మ్రొక్కు భక్తుల చేరి నీ
వందితే మేలిమి అరుణాచలా

\- - - - - -

84. మై మై దణచి క్రుపాంజనమున నీ సత్య
వశ మొనరించితి అరుణాచలా

\- - - - - -

అరుణాచల శివ అరుణాచల శివ అరుణాచల శివ అరుణాచలా
అరుణాచల శివ అరుణాచల శివ అరుణాచల శివ అరుణాచలా

\- - - - - -

85. మొగ్గ పరిపి నను బట్ట బయట నీవు
నట్టాడు టేలకో అరుణాచలా

\- - - - - -

86. మోహము దప్పి నీ మోహ మొనర్చి
నా మోహము తీరదా అరుణాచలా

\- - - - - -

87. మౌనియై రాయిగా నలరక నున్నచో
మౌన మిది యగునో అరుణాచలా

\- - - - - -

88. ఎవరు నా నోటిలో మన్నును గొట్టి నా
బ్రతుకును హరించినది అరుణాచలా

\- - - - - -

89. ఎవరు గనక నాడు మదిని మైకపరిచి
కొల్లగొనిన దెవర రుణాచలా

\- - - - - -

90. రమణు డనుచు అంట్టి రోషము గొనక
నన్ రమియింప చేయ రమ్ము అరుణాచలా

\- - - - - -

91. రేయింబవలు లేని బట్ట బయటి యింట
రమియింపగా రమ్ము అరుణాచలా

\- - - - - -

92. లక్ష్యముంచి అనుగ్రహ అస్త్రము వైచి నన్
గబళించి తుసురుతో అరుణాచలా

\- - - - - -

93. లాభమీ విహపర లాభ హీనుని చేరు
లాభ మేమి అందితివి అరుణాచలా

\- - - - - -

94. రమ్మని అనలేదే వచ్చి నావందివ్వ
వెరకు నీ తలవిధి అరుణాచలా

\- - - - - -

95. రమ్మని లోదూరి నీ జీవ మిడునాడే నా
జీవమును బాసి తరుణాచలా

\- - - - - -

96. విడిచిన కష్టమౌ విడక నిన్ ఉసురును
విడువ అనుగ్రహింపు అరుణాచలా

\- - - - - -

అరుణాచల శివ అరుణాచల శివ అరుణాచల శివ అరుణాచలా
అరుణాచల శివ అరుణాచల శివ అరుణాచల శివ అరుణాచలా

\- - - - - -

97. ఇల్లు విడువ లాగి లోనింటిలో జొచ్చి
యొగి నీదు నిలు చూపి తరుణాచలా

\- - - - - -

98. వెలిపుచితి న్నీదు సేత కినియక నీ కృప
వెలిబుచ్చి కావు అరుణాచలా

\- - - - - -

99. వేదాంతమున వేరు లేక వెలింగెడు వేద
పదమ బ్రోవుం అరుణాచలా

\- - - - - -

100.నింద నాశీస్సుగా గొని దయాపాత్రుగా
చేసి విడక కావు మరుణాచలా

\- - - - - -

101.నీట హిమముగా ప్రేమాకారు నీలో నన్
ప్రేమగ కరిగి బ్రోవు అరుణాచలా

\- - - - - -

102.అరుణాద్రి యన నే కృపావల బడితి
దప్పునె నీ కృపావల అరుణాచలా

\- - - - - - -

103.చింతింప కృపపడ సాలీడు వలె గట్టి
చెరపెట్టి బక్షించితి అరుణాచలా

\- - - - - - -

104.ప్రేమతో నీ నామ మాలించు భక్త భక్తుల
భక్తుగా బ్రోవుం అరుణాచలా

\- - - - - - -

105. ననుబోలు దీనుల నిం పొంద కాచుచు
చిరజీవివై బ్రోవుం అరుణాచలా

\- - - - - - -

106. ఎముకలరుగు దాను మృదు వాక్కు
విను చెవిన్ గొనుమా నయల్పోక్తు లరుణాచలా

\- - - - - - -

107. క్షమగల గిరి, యల్ప వాక్కు సద్వాక్కుగ
గొని కావు మరి యిష్ట మరుణాచలా

\- - - - - - -

108.మాలను దయచేసి అరుణాచలరమణ నా
మాల దాల్చి బ్రోవు అరుణాచలా (2)

\- - - - - - -

అరుణాచల శివ అరుణాచల శివ అరుణాచల శివ అరుణాచలా
అరుణాచల శివ అరుణాచల శివ అరుణాచల శివ అరుణాచలా(3)

\- - - = - - -



(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి.–944 044 9650, 994 994 1430)